# ప్రజాజ్యోతి

**నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి**

సోమవారం | 29 | ఏప్రిల్ | 2024 పేజీలు: 5


## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య తన అనుచరులతో కలిసి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కత్తుల లక్ష్మయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, నాయకులు మందుగుల బాలకృష్ణ, ఎండి అక్బర్, ఉప్పల లింగస్వామి, వీరమల్ల వెంకటేశం గౌడ్, దోనూరు జైపాల్ రెడ్డి, కరెంటు బిక్షపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గల్లీకో బెల్ట్..!

**యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ**

**తాగుండ్రి.... ఊగుండ్రి.. బెల్ట్ షాపుల జోలికి రాము..!**

**నెలసరి అమ్మమ్మాలే మాకు ముఖ్యం**

**జోరుగా ఆటో, బైక్‌లపై తరలిపోతున్న మద్యం**

**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సివిల్ పోలీసులు,ఎక్సైజ్ అధికారులు**

**ఎన్నికల కోడ్ బెల్ట్ షాపులకు వర్తించదా?**




తుంగతుర్తి.. ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన కానీ తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో యదేచ్ఛగా గ్రామాల్లో బెల్ట్ షాపులు ఎక్సైజ్ అధికారుల అండదండలతో నిర్వహిస్తున్నారు. తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆరు మండలాల్లోని ప్రతి గ్రామంలో గల్లీకొక బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నా వాటిని అరికట్టాల్సిన ఎక్సైజ్ మరియు సివిల్ పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో గుస్సగుస్స లు వినిపిస్తున్నాయి.దీంతో గ్రామాల్లోని బెల్ట్ షాపులు వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా మారింది. ఎన్నికల పుణ్యమా అని మండల కేంద్రాల్లోని వైన్ షాప్ ల నుండి మధ్యాహ్నం బహిరంగంగానే ఆటోలలో ద్విచక్ర వాహనాలపై తమ తమ గ్రామాలకు తరలించి ఒక్కో బాటిల్ పై 50 నుండి 100 రూపాయలు ఎమ్మార్పీ రేట్ల కంటే అదనంగా విక్రయించి బెల్ట్ షాపు యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎన్నికల కోడ్ అమల్లో ఉందా లేదా అనే అనుమానం కలుగుతుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వైన్స్ షాపుల నుండి పట్టణంలోని బెల్ట్ షాపులకు ఆటో, బైకుల ద్వారా యధేచ్ఛగా మద్యం

..మిగతా 2లో




## కాళేశ్వరం ప్రాజెక్టును.. కేసీఆర్ అవినీతి ప్రాజెక్టుగా మార్చారు

**కాంగ్రెస్‌లో చేరిన బిఆరెస్ కౌన్సిలర్లు**

**కాంగ్రెస్ గూటికి చేరిన సంస్థన్ నారాయణపురం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

2

# ప్రభుత్వ ఉద్యోగులపై.. డేగకన్ను

**ఎన్నికల కోడ్‌లో పక్కా ప్రణాళిక**

**ఉల్లంఘిస్తే పకడ్బందీ వ్యూహం**

**హద్దు మీరితే ఇంతే సంగతులు**

**ఎక్కడ చూసినా నిఘా నేత్రాలు**

నిడమానూరు, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల పుణ్యమా అని ఎన్నికల సంఘం పక్కా ప్రణాళికతో పకడ్బందీ వ్యూహాన్ని రూపొందించింది. ప్రభుత్వ ఉద్యోగులపై డేగ కన్ను పెట్టింది. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఎవరైనా పనిచేయాల్సి ఉంటుంది. ఈసి పరిధిలో సినిమా నేత్రాలు అమలును పురస్కరించుకొని ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రచారంలో కనిపించిన వారితో కలిసి ఫోటోలో దిగిన అలాంటి వారిపై వేటు పడే అవకాశం ఉంది. ఇటీవల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు అత్యుత్సాహం ప్రదర్శించి వేటుకు గురైన విషయం తెలిసిందే తాజాగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమల్లోకి రావడంతో రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రముఖ నేతల సమావేశాలు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకుంటూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాల్సింది. ఎవరైనా కోడ్ కు భిన్నంగా వ్యవహరిస్తే

..మిగతా 2లో





# ప్రభుత్వ ఉద్యోగులపై.. డేగకన్ను

మొదటి పేజీ తరువాయి...

వేటుపడటంతో పాటు ఉద్యోగాలు కొల్పోయి భవిష్యత్తులో వారి సర్వీసుకు సైతం ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. ఒక వేళ ప్రభుత్వ రంగ సంస్థలు పనిచేసే అన్ని విభాగాల ఉద్యోగులు వారి విధులకు పరిమితం కావడంతో పాటు ఎలాంటి రాజకీయ పార్టీలకు కొమ్ము కాసినట్లు నిఘా నేత్రాల్లో ఆధారాలు లభిస్తే ఇంటిబాట పట్టాల్సిందే. అనుకూలంగా ప్రతికూలంగా వ్యవహరించిన సందర్భాల్లో ప్రచార మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన సదరు ఉద్యోగులపై సస్పెంషన్ పడే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ అమలు నాటి నుంచి వీడియో ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా అభ్యర్థుల సభలు సమావేశాలు చిత్రీకరిస్తున్న సమయాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నట్లు ఫిర్యాదులు అందిన ఉల్లంఘించిన వారి కర్మకే వదిలేస్తారనుకోవడం పొరపాటు. మరోవైపు ఫేస్ బుక్, వాట్సాప్, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన ఈసీ కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. రాజకీయపార్టీలు కండువా వేసుకొని ప్రచారం చేసిన ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే కఠిన చర్యలు తప్పవు. నాల్గొవ తరగతి ఉద్యోగులు మొదలుకొని పై స్థాయి వరకు అధికార దర్పంతో, ప్రతిపక్ష పార్టీలకు సైతం సహకరించాలని నేను చెప్పిన విధంగా పలు అభ్యర్థికే ఓటు వేయాలని చెప్పడం కూడా ఈసి కోడ్ లోకి చర్యలు ఉపక్రమిస్తాయి. ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణిస్తున్న పరిణామంలో జిల్లా స్థాయిలో లోక్ సభ పరిధిలోని, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉండటంతో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల మీదనే ప్రత్యేక నిఘా పెట్టారు. దీనికి ప్రధాన కారణం టిఎన్జివో జిల్లా అధ్యక్షుడు, జూనియర్ అసిస్టెంట్ ఎస్ కే అబ్దుల్ హసన్, మెడికల్ సూపరిటెండెంట్ అర్ వి సాగర్ పై ఇటీవల జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు దారి తీసిన పరిస్థితులు నేపధ్యంలో ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ పూర్తయ్యే వరకు ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయం పై నిఘా ఉంచాలి



కోదాడ టౌన్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి): ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయం పై పూర్తి నిఘా ఉంచాలని నల్గొండ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకు కళ్యాణ్ కుమార్ దాస్ అన్నారు. ఆదివారం కోదాడ రామాపురం చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేశారు. ఇతర రాష్ట్రాల నుండి మద్యం డబ్బు చట్ట వ్యతిరేకంగా రవాణా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థుల ప్రచార వ్యయాలు ఎన్నికల నియమాలని అనుసరించి ఉండాలన్నారు. స్థానిక ఎన్నికల అధికారులు అభ్యర్థుల ప్రచార వ్యయాన్ని ఎప్పటికప్పుడు నివేదిక ల రూపం లో పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోదాడ ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ ఉన్నారు



# గల్లీకో బెల్ట్..!






మొదటి పేజీ తరువాయి...

సరఫరా చేస్తూ మారుమూల ప్రాంతాల్లో కూడా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. అన్ని విషయాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేస్తున్న అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ లోపాయి కారంగా బెల్ట్ షాపు యాజమాన్యా నికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరంతరం నిఘా ఉన్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎన్నికల డ్యూటీలో గస్తీ కాస్తున్నా ఇంత ఈజీగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా అవుతుందని..? పట్టణంలో బెల్ట్ షాపుల ద్వారా మ ద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నా రు. పట్టణ ప్రాంతాల్లో దాదాపు ప్రతి కిరాణా షాపు, కల్లు దుకాణం, షోడా షాపులు ఒక బెల్ట్ షాపుగా మారి ఎమ్మార్పీ ధరలకు మార్కెట్లో దొరకాల్సిన మద్యాన్ని రూ. 20నుండి రూ. 50 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్న ఎవరూ నోరు మెదపకుండా చోద్యం చూస్తూ ఉండిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి అడపాదడపా ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నారు. కానీ అందరికీ తెలిసే అధికారికంగా బెల్ట్ దందా జోరుగా నడుస్తుందని మద్యం ప్రియులే బహిరంగంగా మాట్లాడుకుంటు న్నారు. సూర్యాపేట ఎక్సైజ్ శాఖ పరిధిలో పట్టణంలోని అన్ని బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది. బెల్ట్స్ షాపుల దందాను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు, పట్టణ పోలీసులు వైన్స్, బెల్ట్ షాపు యాజమాన్యం ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల కోడ్ పుణ్యమా అని పట్టణ ప్రాంతాల్లో బెల్ట్ దందా లాభసాటిగా ఉండడంతో గతంలో కేవలం కిరాణా షాపులు మాత్రమే నిర్వహించేవారు కూడా నిబంధనలకు విరుద్ధంగా వార్డులలోని కిరాణా షాపుల్లో శీతల పానీయాలకు తోడుగా కొత్తగా బెల్ట్ దందా షురూ చేయడం గమనార్హం. పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపులో బ్రాండెడ్ మద్యం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎంతైనా దొరుకుతుందంటే ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. యువత మద్యానికి బానిసలుగా మారి తాగిన మైకంలో గొడవలకు దారితిస్తున్నాయని బెల్టు దుకాణాల మధ్య ఉన్న ఇండ్ల యజమానులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న చర్యలు మాత్రం సున్నాఅని అంటున్నారు. ఇళ్ల మధ్యలోనే బెల్ట్ దందా కొనసాగడంతో మహిళలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా పట్టించుకోక పోవడంతో అధికారుల అండదండలతో కొనసాగుతున్నాయనేది ప్రధానంగా వినిపిస్తున్నమాట. దీనితో అసలు ఇక్కడ ఎన్నికల కోడ్ అమలులో ఉందా లేదా అనేది అర్దం కావడం లేదని సామాన్యులు సైతం వాపోతు న్నారు. అదే అదునుగా భావించిన రాజకీయ నాయకులు మద్యం మత్తులో ప్రజలను మభ్యపెట్టి ఓట్లకు గాలం వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు సజావుగా జరగాలంటే బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని కోరుతున్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టును.. కేసీఆర్ అవినీతి ప్రాజెక్టుగా మార్చారు

**కాంగ్రెస్‌లో చేరిన బిఆరెస్ కౌన్సిలర్లు**
**కాంగ్రెస్ గూటికి చేరిన సంస్థన్ నారాయణపురం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య**
**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



చౌటుప్పల్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ) కాళేశ్వరం ప్రాజెక్టును సీఎం కేసీఆర్ అవినీతి ప్రాజెక్టుగా మార్చారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు.

ఆదివారం చౌటుప్పల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చౌటుప్పల్ మున్సపాలిటీ చెందిన కౌన్సిలర్లు బండమిది మల్లేష్, కొరగోని లింగస్వామి, బాబాషరీఫ్,సుల్తాన్ రాజ్,బోడిగే బాలకృష్ణ, బత్తుల రాజ్యలక్ష్మి తోపాటు నారాయణపురం మండల బిఆరెస్ పార్టీ అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య,చౌటుప్పల్ మండలం వివిధ గ్రామాల చెందిన సుమారు150 మందికి పైగా బీజేపీ, బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయాలు దోచుకున్న బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందామన్నారు. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, ఆకుల ఇంద్రసేన రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్,మండల శాఖ అధ్యక్షుడు బోయ దేవేందర్, పబ్బు రాజు గౌడ్, సురుగు శ్రీనివాస్ గౌడ్, దాచేపల్లి మనోహర్ గుప్తా, కొలను శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కొండయ్య,గుడ్డేటి యాదయ్య,ఆదిమూలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం..!

**మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి**



హాలియా,ఏప్రిల్28(ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం సాధ్యమని హాలియా మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీం పేటకి చెందిన రేఖ ఎల్లయ్య మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి సారాధ్యంలోనే ఇబ్రహీంపేటలోని పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఎల్లయ్య కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడితే కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని తెలిపారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సహకారంతో హాలియా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అక్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# దాయం ఝాన్సీ రాజిరెడ్డి రాజకీయ చూపు ఎటువైపు?

**బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యురాలుగా ఉన్న ఝాన్సీ రెడ్డి**
**బిజెపి ప్రచారంలో పాల్గొనకుండా స్తబ్దంగా ఉన్న ఝాన్సీ రెడ్డి**
**ఆమె చూపు కాంగ్రెస్ వైపా...?**



తుంగతుర్తి ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) : తుంగతుర్తి మండలం లో వెంపటి గ్రామానికి చెందిన దాయం విక్రం రెడ్డి రాజకీయంలో ఎంతో పరిణతి చెందిన నాయకుడు. ఒకప్పుడు ఆయన ఆపన్న హస్తం కోసం మోత్కుపల్లి నరసింహులు,సంకినేని వెంకటేశ్వరరావు, గాదరి కిషోర్ కుమార్ తో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సైతం ఆయన ఆశీస్సులు పొందడం కోసం పోటీపడ్డారు. అలాంటి నాయకుడి కూతురైన ఝాన్సీ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించి రాష్ట్ర కిషోర్ మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు. ఇటీవల లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ పోటీ చేస్తున్నప్పటికీ ఆమె ఆయన గెలుపు కోసం ఇలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో పలువురు ఆమె చూపు కాంగ్రెస్ వైపు ఉందని చర్చించుకుంటున్నారు. గతంలో తన తండ్రి దాయ విక్రం రెడ్డి సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పనిచేశారు. రాష్ట్రంలో జరిగిన రాజకీయ సమీకరణలో భాగంగా ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరి 2018 ఎన్నికల్లో గాదరి కిషోర్ కుమార్ గెలుపు కోసం పనిచేశారు.అయితే ఆయనతో విభేదాలు రావడంతో గ్రామంలోనే ఉన్నారు. ఇటీవల 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఆయన ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు.దాయం విక్రమ్ రెడ్డి తన గ్రామానికీ చేసిన సేవలు మరువలేనివి.తిరుమలగిరి మార్కెట్ కమిటీ మొదటి చైర్మన్ గా ఉంటూ వెంపటి గ్రామంలో ఎస్సీ కొత్త కాలని ఏర్పడడానికి ఎంతో కృషి చేశారు.నాటి ఎమ్మెల్యే మోత్కుపల్లి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరిచిన ఘనత ఆయనకు ఉన్నది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేసిన ఝాన్సీ రెడ్డి బిజెపి ఎంపీ అభ్యర్థి ప్రచార కార్యక్రమం ఆదివారం వెంపటి గ్రామంలో నిర్వహించగా ఆమె పాల్గొనకపోవడం గ్రామంలో రాజకీయ భవిష్యత్తుపై చర్చ జరుగుతుంది.గ్రామంలో ఉత్పన్నమైన ఎంతటి సమస్యనైనా పరిష్కరించిన ఘనత ఆయనది. అలాంటి నాయకుని వారసురాలుగా ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లో మరిన్ని సేవలు అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. చూద్దాం ఝాన్సీ రెడ్డి భవిష్యత్తులో ఎటువంటి రాజకీయ నిర్ణయం తీసుకుంటారో తెలియాల్సి ఉంది.

## బంగారు మైసమ్మ తల్లి దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**

మిర్యాలగూడ, ఏప్రిల్ 28, ( ప్రజా జ్యోతి ): బంగారం మైసమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ లో నెలకొన్న బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జాతరలు దైవచింతనకు, మానసిక ప్రశాంతతకు, ఐకమత్యానికి చిహ్నంగా ఉంటాయని అన్నారు. ఆలయ కమిటీ ఆయనను సాదరంగా ఆహ్వానించారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇటీవల అకాలంగా మృతిచెందిన మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు జ్ఞాపకార్ధంగా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుర్ర చైతన్య, అన్న భీమోజు నాగార్జున చారి, చిట్టిబాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, వింజం శ్రీధర్, నూనె రవి కుమార్, దోనేటి సైదులు, చిరంజీవి, ప్రవీణ్, బాలే షాహిద్, బొడ్డు సైదులు, బిక్షం, దయాకర్ రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నూతన కార్యాలయం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 28, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని 30 వ వార్డు బంగారుగడ్డలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ప్రారంభించారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లుఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, కౌన్సిలర్ కుర్ర చైతన్య, నాగార్జున చారి, చిట్టిబాబు నాయక్, ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, వింజం శ్రీధర్,బిక్షం తదితరులు పాల్గొన్నారు.




## అతివేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

**ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు.**



గరిడేపల్లి ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఒకరు మృతి, ఇంకొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామ శివారులో జరిగింది. స్థానిక ఎస్ఐ ఈట సైదులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కుతుబ్ షా పురం గ్రామానికి చెందిన గడ్డం వెంకటమ్మ (49), మృతురాలి తమ్ముడు చింతల భద్రయ్య ఇరువురు కలిసి తమ ద్విచక్ర వాహనం పై నేరేడుచర్ల మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన వారి బంధువుల వివాహ కార్యక్రమానికి వెళుతున్నారని, వెళ్ళే క్రమంలో మార్గమధ్యలో పొనుగోడు గ్రామ శివారులో ఎచ్ పి పెట్రోల్ బంక్ నందు పెట్రోల్ కొట్టించుకొని బయటకు వచ్చే సమయంలో గరిడేపల్లి నుండి సూర్యాపేట కు వెళ్తున్న కారు డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వారి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో బండి నడుపుతున్న భద్రయ్యకు ,గడ్డం వెంకటమ్మ కు తీవ్ర గాయాలు అయ్యాయని అన్నారు. తీవ్రంగా గాయపడిన వారిరువురిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కు తీసుకెళ్లగా, వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కొరకు ఇరువురిని హైదరాబాద్ తరలిస్తుండగా మృతురాలు గడ్డం వెంకటమ్మ మార్గ మధ్యలో చనిపోయిందని, భద్రయ్యను హైదరాబాద్ లోని ఒమిని హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారని అన్నారు. మృతురాలి భర్త గడ్డం అచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని యస్ ఐ సైదులు తెలిపారు.కాగా మృతురాలికి ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.



## పార్టీ లో చేరడం పై అసహనం వ్యక్తం చేసిన మున్సిపాలిటీ చైర్మన్ వెంకటేష్

భువనగిరి,ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం లో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్ మాట్లాడుతు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పని చేసి పార్టీ ని సర్వనాశనం చేసిన భువనగిరి నియోజకవర్గనికి చెందిన గోదా,రాహుల్ గౌడ్,గోదా శ్రీనివాస్,చందుపట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ లు కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మరియు లోకల్ నాయకత్వానికి తెలియకుండా గాంధీభవన్ లో పార్టీ లో చేరడం పై విరుచుకుపడ్డారు వెంటనే వారిని పార్టీ నుండి భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేసారు.ఈ సమావేశం లో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,ఎండీ అవేస్ చిస్తీ ఎలిమినేటి మాధవ రెడ్డి చిక్కుల వెంకటేష్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ వ్యాఖ్యలు అర్ధరహితం

**బిఆర్ఎస్ చచ్చిన పార్టీ, ఇక లేచేది లేదు**
**కొండ మల్లేపల్లి మండల వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు**



కొండమల్లేపల్లి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి: పార్లమెంట్ ఎన్నికలు వాటి ఫలితాలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం అని కొండమల్లేపల్లి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదనీ బీజేపీ తో తమకున్న లోపాయికారీ ఒప్పందాన్ని చెప్పకనే చెప్పినట్లు ఉందని అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాదు అంటే బీజేపీ వస్తుందనేగా కేటీఆర్ మాటల వెనకున్న ఆంతర్యం.బీజేపీకి బిఆర్ఎస్ బి టీం అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో తేలిపోయిందని అన్నారు.అలాగే మంత్రి వర్గం లో మైనారిటీ లకు అవకాశం ఇవ్వలేదన్న వ్యాఖ్యలపై కూడా వైస్ ఎంపిపి స్పందించారు..టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ 80 రోజుల వరకు కూడా మంత్రి వర్గ విస్తరణ చేయకుండా అన్ని శాఖలు అప్పటి ముఖ్యమంత్రి అయిన మీ తండ్రి కెసిఆర్ దగ్గరే పెట్టుకున్నపుడు ఇది సరి కాదని చెప్పలేకపోయారా. మీరా మాకు నీతులు నేర్పేది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజులలోనే పాలనను ప్రజలకు చేరువ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.. ఒక్క ఆడ బిడ్డకు కూడా మంత్రివర్గం లో స్థానం కల్పించకుండా పాలన చేసిన మీరు మా గురించి మాట్లాడడం హాస్యాస్పదమని తెలిపారు.ప్రస్తుతం కేటీఆర్ కొండమల్లేపల్లి మండలానికి వస్తే ఆహ్వానం పలకడానికి పట్టుమని పదిమంది కార్యకర్తలు కూడా లేకుండా పోయారని,ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయి మొత్తం కాంగ్రెస్ పార్టీ లో చేరారని అన్నారు. కొన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్ లు కూడా కరువయ్యారనిఅన్నారు.ఇకనైనా కేటీఆర్ గాల్లో కాకుండా నేల మీద నిలబడి స్పృహలో ఉండి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.

# లౌకిక శక్తులను గెలిపించి... దేశానికి మోడీ పీడ వదిలించాలి

**సీపీఎం సన్నాహాక సమావేశం లో మాజీ ఎమ్మెల్యే జూలకంటి**




మిర్యాలగూడ, ఏప్రిల్ 28, ( ప్రజాజ్యోతి ):లౌకిక శక్తులను గెలిపించి దేశానికి పట్టిన మోడీ పీడను వదిలించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిపిఎం పార్లమెంట్ స్థాయి సన్నాహాక సమావేశం లో ఆయన మాట్లాడారు.మోడీ గత పది సంవత్సరాల కాలంలో ప్రజల సంపదను కొద్దిమంది బడా వ్యాపారులకు అప్పజెప్పి దోచుకుతిన్నారని,దేశంలో మోడీ గ్రహణం తొలగించేందుకు ఇండియా కూటమి పనిచేస్తున్నదన్నారు. మోడీ మరోసారి గెలిస్తే రాజ్యాంగం పూర్తిగా రద్దు అవుతుందని, ప్రజాస్వామ్యం అంతరిస్తుందన్నారు. రాముడి పేరిట,మతం పేరుతో ప్రజల్లో ఐక్యతను దెబ్బతీసి రాజకీయకంగా లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. పెరిగిన నిత్యావసర సరుకుల, పన్నుల ధరలతో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారని ఆరోపించారు.60 లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి ధారాదత్తం చేసారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మతం పేరిట మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ లోనే అత్యధిక మంది అభ్యర్థులపై అవినీతి, అక్రమాలు, క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. 10 ఏండ్ల కాలంలో మోడీ దేశాన్ని అభివృద్ధి చేయకుండా అప్పుల్లో నెట్టారన్నారు. కేవలం మాటలతో కాలం వెళ్లదీసే బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికలో ఓడించాలన్నారు. ప్రజలు చైత్యన్యవంతులై పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ నెల 29 న మిర్యాలగూడలో పార్లమెంట్ స్థాయి సీపీఎం విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, రేమిడల పరుశు రాములు, కోడిరెక్క మల్లయ్య, పాల్వాయి రాంరెడ్డి, దేవయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో 1.16 లక్షల నగదు, 140 గ్యాస్ స్టౌవ్‌లు పట్టివేత





మిర్యాలగూడ, ఏప్రిల్ 28, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల కూడా అమల్లో భాగంగా ఆదివారం మిర్యాలగూడ నందిపాడు బైపాస్ వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో లక్ష 16 వేల రూపాయల నగదు,140 గ్యాస్ స్టవ్వులు పట్టుకున్నట్లు టూ టౌన్ సీఐ పి. నాగార్జున తెలిపారు. ఒంగోలు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి నగదు తరలిస్తుండగా తనిఖీ చేయడం తో నగదుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. మరో సంఘటనలో గుట్టు స్వామి అనే వ్యక్తి దామరచర్ల నుండి హైదరాబాద్ వైపు వ్యాన్లు గ్యాస్ స్టవ్ లను తరలిస్తూ పట్టుబడ్డాడు. వాటికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు బిల్లులు లేకపోవడంతో ఎన్నికల్లో మభ్యపెట్టి ఎందుకు తరలిస్తున్నట్లుగా అనుమానించి స్వాధీనపరచుకొన్నా మని తెలిపారు. పట్టుబడిన నగదు, గ్యాస్ స్టవ్ లను జిల్లా ట్రెజరీ ఆఫీస్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణయ్య, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ బాబు, హెడ్ కానిస్టేబుల్ బిక్కు నాయక్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం గడపగడప ప్రచారం



రాజపేట ఎప్రిల్ 28 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఆదివారం రాజపేట మండలం సోమరం గ్రామ శాఖ అధ్యక్షులు శీలం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో గడి మైసమ్మ దేవతకు చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో గడపగడప కార్యక్రమం చేపట్టి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే సబండ వర్గాలకు,మేలు జరుగుతుందన్నారు.సోమిడి సిద్ధిరాంరెడ్డి,నారెడ్డి కమలాకర్ రెడ్డి,జంగ యాదగిరి,పెంటపర్తి సుభాస్ రెడ్డి, శీలం రాంరెడ్డి,శీలం మాధవ రెడ్డి,బండ సాయిమల్లయ్య పుప్పాల బిక్షపతి,జంగా యాదగిరి,మహిళా కాంగ్రెస్ పుప్పాల పద్మ బిక్షపతి,చిన్నం సంపత్,శీలం నవీన్ రెడ్డి, కర్రే పర్శరాములు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు వైరు తగిలి మహిళా మృతి

దేవరకొండ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) దేవరకొండ మండలం,షేర్ పల్లి గ్రామంలో ఒక మహిళ మృతి చెందిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది సీఐ తెలిపిన వివరణ ప్రకారం షేర్ పల్లి గ్రామంలో పెద్దమ్మ పండుగ సందర్భంగా జక్కుల అలివేలు ఇంటికి తన సొంత చెల్లెలైనా బొమ్మన బోయిన ధనలక్ష్మి పండుగకు రావడం జరిగింది పండుగ సందర్భంగా అందరూ ఇంట్లో ఆనందంగా గడిపారు సాయంత్రం వేళ బట్టలు ఉతికిన ధనలక్ష్మి తీగ పై ఆరు వేస్తుండగా పక్కనే ఉన్న మెయిన్ వైరు కు ఈ తీగ తగిలి విద్యుత్ ప్రవహించడం తో షాక్ తగిలి శనివారం నాడు అక్కడికక్కడే మృతి చెందినట్లు సిఐ తెలిపారు తన అక్క అయిన అలివేలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు..



# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలిపిన మాల సంఘాల జేఏసీ

**కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేస్తున్న యేకుల సురేష్**




కొండ మల్లేపల్లి ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి: చింతకుంట్ల మాజీ ఉప సర్పంచ్, నల్గొండ జిల్లా మాల మహానాడు నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు




యేకుల సురేష్ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో మాజీ ఉపసర్పంచ్ గా కొనసాగి, కాంగ్రెస్ పార్టీ ని తెలంగాణలో అధికారం తెచ్చేందుకు తన ప్రాంతంలో అధికంగా కష్టపడి, అదేవిధంగా జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి అధికారంలోకి వచ్చే విధంగా ఎంతగానో కృషి చేస్తున్న యువ నాయకులు యేకుల సురేష్. మాలమహానాడు మేధావులు, నాయకులతో చర్చలు జరిపి మాలమహా నాడు మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే విధంగా తన వంతుగా ఎంతో కృషి చేయడం జరిగింది.అంబేద్కర్ ఆశయాలతో ముందుకు వెళ్ళడమే ధ్యేయం మని, రాజ్యాంగాన్ని రక్షణ కొరకు ఇండియా కూటమి నీ గెలిపియాలని వారు తెలిపారు.

# పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయంపై నిఘా ఉంచాలి

కోదాడ టౌన్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి): ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయం పై పూర్తి నిఘా ఉంచాలని నల్గొండ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకు కళ్యాణ్ కుమార్ దాస్ అన్నారు. ఆదివారం కోదాడ రామాపురం చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేశారు. ఇతర రాష్ట్రాల నుండి మద్యం డబ్బు చట్ట వ్యతిరేకంగా రవాణా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థుల ప్రచార వ్యయాలు ఎన్నికల నియమాలని అనుసరించి ఉండాలన్నారు. స్థానిక ఎన్నికల అధికారులు అభ్యర్థుల ప్రచార వ్యయాన్ని ఎప్పటికప్పుడు నివేదిక ల రూపం లో పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోదాడ ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ ఉన్నారు



# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

**బిఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణకు న్యాయం: నల్గొండ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి**



నడిగూడెం, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి: బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కోరారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకల్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా గ్రామంలో రోడ్ షో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బోల్లం మల్లయ్య యాదవ్ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, నాయకులు అనంతుల ఆంజనేయులు, భువనగిరి ఉపేందర్, దున్నా సుధాకర్, అనంతుల మహేష్, మేకల గంగరాజు గునుగుంట్ల మహాలక్ష్మి ఎంపీటీసీలు మాజీ సర్పంచులు వివిధ హెూదాలో ఉన్న పార్టీ బాధ్యులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కృష్ణా రెడ్డి గెలుపు ఖాయం

నడిగూడెం, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి: బిఆర్ఎస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి గెలుపు కాంక్షిస్తూ మండల కేంద్రం లో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్, ఎంపీ అభ్యర్థి కృష్ణా రెడ్డి, పాల్గొన్న రోడ్డు షో కార్యక్రమం కు మండలం లోని రామాపురం గ్రామం నుండి 200 మంది పార్టీ కార్యకర్తలు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఆరు గ్యారంటీ లతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ లు అమలు చేయడం లో పూర్తిగా విఫలం అయిందన్నారు.నల్గొండ ఎంపీ గా కృష్ణా రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో సింగల్ విండో డైరక్టర్ చిన కోటిరెడ్డి ,నాగిరెడ్డి, శంకర్,రామకృష్ణ, వెంకట రెడ్డి, రామారావు, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులు రాజ్యాధికారం సాధించాలి

**నల్ల లక్ష్మణ్ బహుజన ప్రజాశక్తి రాష్ట్రకన్వీనర్ ఘనంగా మహనీయుల జయంతి ఉత్సవాలు**



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): సమానత్వం లేని సనాతర ధర్మాన్ని ఆధిపత్య కోసం అగ్రకులాలు అహంకారంతో ఈ సమాజంలో ఎక్కువ తక్కువ కులాలుగా విభజించి ఒకరిని ఒకరు కలువకుండా కలుసుకోకుండా విభజించి కుట్ర చేశారు. ఈ కుట్రలు పసిగట్టి ఆనాడే వీరి ఆధిపత్య ధోరణి మన మహనీయులు జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ మనుధర్మం కాల్చి బూడద చేశారు అని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో మహనీయుల జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులదాసు సురేష్ పాల్గొని నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాధికారం అన్ని మంత్రదండాన్ని వదిలేసి పీచు మిఠాయి కోసం పాకులాడే మన పాలకులు పల్లకిలో మోసే బడుగుల మైపోతున్నాం అగ్రకుల మనువాద వారసుల దళిత బహుజనుల కులాల నామస్మరణం చేస్తున్నారు అని బహుజనులు రాజ్యాధికారం సాధించాలి అని నినదించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్,చింతకింది రమేష్, కోయడ నరసింహ,చేరాల లింగయ్య , భారత భూషణ్ ,దబ్బికారి ప్రేమ్, కొయ్యడ నరసింహ, చేరాల లింగయ్య చింతల ప్రకాష్ కుక్క బాల నరసింహ కుక్క శివ మూటపురం రవి. కుక్క స్వామి కరగల కుమారు నల్ల నాగేషు సీత సత్యనారాయణ గుడిగంటి మల్లేష్ పోవనం శీను. కప్పెర బిక్షపతి కొండమడుగు ఎల్ల స్వామి,పెద్దల నరసింహ బండిరాల సుశీల, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ద కాలంలో.. శతాబ్ద అభివృద్ధి..

**400స్థానాల్లో గెలిచి మోదీ హ్యాట్రిక్ పీఎం కావడం ఖాయం**
**చౌటుప్పల్ కొయ్యలగూడెం నాగారం పీపల్ పహడ్ గ్రామాలను పర్యటించిన బూర నర్సయ్య గౌడ్**
**బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**





చౌటుప్పల్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ) కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన దశాబ్ద కాలంలో.. శతాబ్ద అభివృద్ధి జరిగిందని బిజెపి భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం, కొయ్యలగూడెం దేవలమ్మ నాగారం పీపల్ పహాడ్ గ్రామాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేవులమ్మ నగర్ లో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభించారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో ఆయా గ్రామాల వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై.. హైట్రిక్ పీఎం మోడీ అంటూ కార్యకర్తలో భారీగా నినాదించారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ మోడీ పాలన త్రీడీగా సాగిందన్నారు. దేశం.. ధర్మం.. డెవలప్ మెంట్ అంటూ వర్ణించారు. మోడీ వచ్చాకే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ లభించిందని, కట్టుల పొగ నుంచి రక్షించి ఇంటింటికి గ్యాస్ నందించిన ఘనత ఆయన సొంతమన్నారు. గతంలో తాను ఎంపీగా పనిచేసి భువనగిరి పార్లమెంటుకు 9వేల కోట్ల అభివృద్ధి చేశానన్నారు. ఎయిమ్స్ ఇచ్చింది మోదీ తెచ్చింది బూర అని గుర్తు చేశారు. ఢిల్లీలో మోడీ భువనగిరిలో బూరను గెలిపించుకోవాలన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎంపీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే పదవులు చేసి కోట్లు కూడా పెట్టుకున్నాడు తప్ప, ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. పదవిలో ఉన్న కాలంలో ఏ ఒక్క అభివృద్ధి పని చేశారా అని ప్రశ్నించారు. ఏ వేదికైనా సరే చర్చకు సిద్ధమని, చేసిన అభివృద్ధిలో ప్రజలకు చెప్పాలని చాలెంజ్ విసిరారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిని చేర్చుకోము గేట్లు వేశామన్న ఎమ్మెల్యే బూర దెబ్బకు రాత్రి వాళ్ళ వద్దకు వెళ్లి బ్రతిమిలాడి పార్టీలోకి చేర్చుకుంటున్నారని ఆరోపించారు. మోదీ సైనికుడు బూర గెలిస్తే రాచకొండ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే రియల్ ఎస్టేట్ పేరుతో భూముల అమ్ముకుంటారని ఆరోపించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తన అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు దూరల భిక్షం గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ గోని శంకర్, మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, తేలుకుంట్ల శ్రీధర్, మునగాల తిరుపతిరెడ్డి, ఊడుగు వెంకటేష్ గౌడ్, వనం ధనంజయ, కంది లక్ష్మారెడ్డి, నామ నరేష్, కైరం కొండ అశోక్, కొయ్యడ స్వామి గౌడ్, సిలివేరు రాము, వర్కాల రఘురాం, కరిమికొడ పాండు, కైరం కొండ పాండు, పిష్క సంజీవ కుమార్, మాజీ సర్పంచ్ వర్కాల మహేందర్ గౌడ్, పులిగిల్ల శ్రీనివాసచారి, పాక రఘు, పందుల భరత్, పందుల శరత్,రెవెలి సత్యనారాయణ, పందుల వెంకటేష్, సిలువేరు రమేష్, పులిగిల్ల లక్ష్మణ్, సుర్కంటి మోహన్ రెడ్డి,కోయిగూర రాజేష్, చీమకండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**దేవలమ్మ నాగారంలో బిజెపి గ్రామ శాఖ కార్యాలయం ప్రారంభం:**

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి మండల ఉపాధ్యక్షుడు పులిగిల్ల శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు మహిళలు మంగళహారతిలో స్వాగతం పలుకగా యువత బాణా సంచాలు పేల్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక రఘు, పందుల వెంకటేశం, పందుల భరత్, పందుల శరత్, కోయగూర రాజేష్, పులిగిల్ల లక్ష్మణ చారి, పడమటి శివారెడ్డి, అత్తాపురం రాజు, సిలివేరు రమేష్, రేవెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.